తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
02 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :



## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

### నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ అంకిత్‌మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కార్యాలయంలోని సమావేశపు హాలులో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక,ఐ.టీ.సీ,సింగరేణి, ఎక్సైజ్, విద్యుత్,ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో, అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు.
భద్రాద్రి జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలియజేసారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను కోరారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

వార్తా లోపలి పేజీలో

## నూతన జిల్లా పోలీస్ కార్యాలయానికి రోడ్డు పనుల పరిశీలన

### నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్‌రాకపోకలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ, భద్రతా చర్యలు చేపట్టాలి

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్01 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన పోలీస్ కార్యాలయ సముదాయానికి నిర్మిస్తున్న రోడ్డు మార్గం పనులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి రోడ్డు నిర్మాణ ప్రగతిని, మార్గం రూపకల్పనను పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్దేశిత కాలపరిమితిలో పనులను పూర్తి చేసి నూతన జిల్లా పోలీస్ కార్యాలయానికి రాకపోకలు సులభతరం అయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొండ ప్రాంతాలు, సరిహద్దు భూభాగాల్లో రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను పక్కాగా చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఎస్పి ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్ఐలు రమణారెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు, లబ్ధిదారులకు రూ.11,59,500 విలువగల చెక్కులు అందించిన ఎం ఎల్ ఏ రాగమయి

**పెనుబల్లి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారంపెనుబల్లి మండలం వివిం బంజర్ ప్రభుత్వ పాఠశాల లో పెనుబల్లి మండలానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు 11,59,500 విలువగల చెక్కులను అందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా? కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమం లో తాసిల్దార్ వీరభద్ర నాయక్ , రెవిన్యూ అధికారులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వాసన బాబోయ్ వాసన

### ❍43వ డివిజన్‌లో 'చెత్త వాసన'..

### ❍అధికారులు జర చూడండి మా డివిజన్..



**కొత్తగూడెం క్రైమ్ ,సెప్టెంబర్01 (జనంసాక్షి):** వాసన బాబోయ్ వాసన కంపు వాసన అంటూ 43వ డివిజన్ వాసుల బాధలు. విద్యాసంస్థల మధ్య చెత్త కుప్పలు పేరుకుపోతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నారాయణ స్కూల్, తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల, కేవీఆర్ స్కూల్స్?కాలేజీలకు సమీపంలోనే చెత్తను, తినుబండారాలను ఇష్టం వచ్చినట్లు పారబోస్తున్నారు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని డివిజన్ ప్రజలు మండిపడుతున్నారు.ఇది అధికారిక డంపింగ్ యార్డా లేక అధికారుల నిర్లక్ష్యంతో ఏర్పడిన అనధికారిక చెత్త అడ్డానా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దుర్వాసన, చెత్త, వ్యర్థాలతో పరిసరాలు కంపుకొడుతున్నా కార్పొరేటర్‌కు, మున్సిపల్ అధికారులకు మాత్రం ఈ దృశ్యం కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని డివిజన్ ప్రజలు వాపోతున్నారు."ప్రజలకు స్వచ్ఛతపై ఉపన్యాసాలు ఇచ్చే అధికారులు.. తమ కళ్లముందే ఉన్న చెత్తను మాత్రం చూడలేకపోతున్నారా?" అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. జ్వరాలు వస్తే ఆసుపత్రి చుట్టూ తిరగలేక మందులు మింగలేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీ ప్రజలు చిన్నపిల్లలు, విద్యార్థులు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే చెత్తను తొలగించి, అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారుల వివరణ కోసం చరవాణి ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.



## ఎకనామిక్ నేషనల్ కోఆర్డినేటర్‌గా విఠల్ నియామకం

### ఆర్థిక అహింస, శాంతియుత ఆర్థికాభివృద్ధి సేవల కోసం గుర్తింపు



**కొత్తగూడెం జనంసాక్షి (సెప్టెంబర్ 1)** ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ (నేషనల్ కౌన్సిల్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన విఠల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డా. సౌరవ్ అగర్వాల్ 24 ఆగస్టు 2026న నియామక పత్రాన్ని జారీ చేశారు.
ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక బహుముఖ, లాభాపేక్షలేని, , స్వతంత్ర సంస్థ అని విఠల్ పేర్కొన్నారు ఆర్థిక సోదరభావం ఆర్థిక అహింసను ప్రోత్సహించేందుకు పనిచేస్తుందని, దానికి కట్టుబడి పని చేయాలని విఠల్ పేర్కొన్నారు. ఆర్థిక, ప్రజా విధానాలు, వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ, విధాన చర్చలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, ప్రభుత్వ సంబంధాలు తదితర రంగాల్లో నిపుణుల బృందంతో సంస్థ పనిచేస్తున్నట్లు వివరించారు. విటల్ నీ గౌరవ ప్రాతిపదికన ప్రారంభంగా ఒక సంవత్సరం కాలానికి, తక్షణ ప్రభావంతో లేదా తదుపరి నిర్ణయం తీసుకునే వరకు నేషనల్ కోఆర్డినేటర్‌గా ఆహ్వానిస్తున్నట్లు ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలిపింది. సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా శాంతియుత ఆర్థికాభివృద్ధి, సహజీవనం, సహనం, ఆర్థిక అహింస వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లడంలో విటల్ మార్గదర్శకత్వం, సూచనలు, సహకారం అందిస్తారని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.



## క్రీడలు విద్యార్థుల్లో దాగున్న

# ప్రతిభను వెలికి తీస్తాయి

### - గోవింద్రాల హైస్కూల్ లో ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు

**కామేపల్లి,సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
క్రీడలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలిగి తీస్తాయని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సోమలాల్ మండల విద్యా శాఖ అధికారి జి వెంకట్ సర్పంచ్ కమల వెల్లడించారు. మంగళవారం మండలంలోని గోవింద్రాల హైస్కూల్లో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల విద్యార్థుల శారీరక దేహ దారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తకాలు చదవడంతో పాటు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవింద్రాల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బి. నాగేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం లింగనాయక్,మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మీనారాయణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు), ఉపాధ్యాయ బృందం,పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ ఎం ఎస్ సి) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలన్నారు.
ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని పేర్కొన్నారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ..గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని తెలిపారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలన్నారు.
పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ,డీ.ఆర్.ఓ పద్మావతి,డీ.టీ.ఓ వెంకట రమణ,జిల్లా ఇంచార్జ్ ఎక్సైజ్ ఈ.ఎస్ జానయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ మహేంద్ర, కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ సుజాత,ఐటీసీ,సింగరేణి సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కొత్తగూడెం
గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యెర్రా కామేష్, సభ్యులు దారా రమేష్, లక్ష్మణ్,వందనపు శ్రీధర్,మహేష్,సుజాత,విజయలక్ష్మి, యాకయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశం



**ములకలపల్లి సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**బిఆర్ యస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు అధ్యక్షతన స్థానిక రాయల ఫంక్షన్ హాల్లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 2 వ తారీకు నాడు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి మండలంలోని 20 గ్రామ పంచాయతిల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నిరసనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సర్పంచులు తుర్రం శ్రీను, భూక్యా ధర్మ, తానం పద్మ, నాయకులు తాండ్ర రాంబాబు, బండి కొమరయ్య, మట్ల నాగమణి, పుష్పాల చందర్ రావు, ఇనగంటి రాము, సూరం పుల్లారావు, పుష్పాల హనుమంతు,వేముల సతీష్, మిర్యాల మధు, కొండవీటి రాజారావు, సున్నం బాబురావు, దేవభక్తుని చిట్టీబాబు,యలమంచిలి సునీల్, గంగవరపు సుధాకర్,గడ్డం ఉదయ్,పూరేటి నర్సింహారావు, కొండవీటి చంద్ర శేఖర్, బొర్రా సుధాకర్, తాటి రవి, ఊకె అశోక్, భూక్యా నంద,పుప్పాల గోపి, సడియం అశోక్,బొంతు నందు, పుష్పాల సాయి, తానం భాస్కర్, మెచ్చా నాగేశ్వరావు, కొట్టె శేషగిరి,రింగు బాలకృష్ణ, జై భీమ్ నర్సింహా,బైటి రాము,సోడే కేశవరావు, గండూరి ప్రమోద్, ఆదిమూలం శేషగిరి,వనమా ప్రకాష్, మీడియం మహేష్, బొర్రా రవి, బజ్జూరి కృష్ణ, బజ్జూరి, రాము, ఊరపెద్ది వెంకన్న, సాయిన్ని సుబ్బారావు,ఇర్పా ప్రసాద్, కుంజా వెంకటేష్,తాటి రాఘవులు, తెల్లం నర్సింహా రావు, కొండ్రు వంశీ వినయ్,చీటిక లక్ష్మి కుమారి, లింగాల రాధ,వాడే నాసరయ్య, కొండ్రు శ్రీరాములు,కాకటి భాస్కరావు, సున్నం రాజు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ కామళ్ల నవీన్ చిరస్మరణీయుడు

### ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కామళ్ల శ్రీనివాస్

**గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనం సాక్షి):**
పేద ప్రజల కోసం కార్మిక హక్కుల కోసం పోరాడిన కామ్రేడ్ కామళ్ల నవీన్ చిరస్మరణీయుడని ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కామళ్ల శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం గడ్డిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఐఎఫ్టియు దిమ్మె పై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెలిదండ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించిన నవీన్ కార్మిక వర్గ హక్కులు జీతభత్యాల పెంపు శ్రమజీవుల రాజ్యం కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు. గడ్డిపల్లి కేంద్రంగా అనేక కార్మిక పోరాటాలు నిర్వహించి కార్మికుల్లో వర్గ స్పృహ కలిగించారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్మికుడు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, శ్రీను, గ్రామ అధ్యక్షులు హుస్సేన్, బత్తిన సైదులు, పద్మ, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలే కాదు.. అదనంగా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

### బిఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు మానుకుని వాస్తవాలు తెలుసుకోవాలి

**మధిర, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం విలేఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తోందని, ఆరు గ్యారెంటీల్లో లేని అనేక సంక్షేమ కార్యక్రమాలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రుణ మాఫీ వంటి హామీలను అమలు చేయడంతో పాటు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టిందన్నారు. మిగిలిన గ్యారంటీలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారుఆరు గ్యారెంటీల్లో లేని సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను సైతం అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళల సాధికారత, విద్య, వైద్యం, ఉద్యోగాలు మరియు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతోందన్నారు.
అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను పట్టించుకోని ×బీఆర్ఎస్ నాయకులు×, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ముందుగా బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో లింగాల కమల్‌రాజ్ ప్రజలకు సమాధానం చెప్పాలని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయాలని హితవు పలికారు. దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య, లక్ష రూపాయల రుణమాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్× ఇలాంటి బూటకపు హామీలు ఎన్నో ఇచ్చిన ×బిఆర్ఎస్ పార్టీ× ఎన్ని అమలు చేశారో కమల్ రాజు చెప్పాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు చూస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత





రామనాథం, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యంబాబు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ వంగవీటి రాజశేఖర్ కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
మండలంలోని అబ్దుల్లాపూర్‌నగర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పురోగతి, సర్వే విధానం, భూ సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను పరిశీలించారు. రీసర్వే పనులను నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి సుజాత, మండల సర్వేయర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





## సాగర్ ఎడమ కాల్వ టైలెండ్ వరకు నీరివ్వాలి

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

**గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ పరిధిలోని చివరి తూము టైలెండ్ వరకు నీటిని విడుదల చేసి రైతులు వేసుకున్న పంటలను కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సీనియర్ నాయకులు యడ్ల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఐ మండల సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. సాగర్ ఆయకట్టు పరిధిలో వేలాది ఎకరాల్లో రైతులు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి వరి నాట్లు వేశారని వరి తప్ప వేరే పంట పండే అవకాశం లేదని అన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఆశాజనకంగా ఉన్నందున మేజర్లన్నింటికీ నీటిని విడుదల చేయాలని కోరారు. శ్రీశైలం ద్వారా ఆంధ్రా పాలకులు విచ్చలవిడిగా నీటిని తీసుకుంటున్నారని దానిని కట్టడి చేసి తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్**



**గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 1000 రోజులైనా ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తోందని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోజువారీ కార్యాచరణ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరారెడ్డి శంభి రెడ్డి, సర్పంచులు మాశెట్టి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్, మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, నాయకులు భాస్కర్, కడియం నళిని, వెంకటరెడ్డి, బీసీ నాయకులు పోలేపల్లి ఆనంద్ బాబు, అధికార ప్రతినిధి రాం సైదులు, మాజీ ప్రధాన కార్యదర్శి ఒక్కపంతుల పార్థసారథి, బుల్లెట్ వెంకటేశ్వర్లు, గడ్డం అనిల్, బెక్కం విజయ్, జయరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు వీరస్వామి, దేవరాజు, బాలకృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి




జాజిరెడ్డిగూడెం మండల కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర సహ అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి కోరారు. తపస్ ఆధ్వర్యంలో మంగళవారం కొమ్మాల జడ్పీహెచ్ఎస్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపు కొత్త పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. ఉపాధ్యాయుల భవిష్యత్ ఉద్యోగ, ఆర్థిక భద్రతకు పాత పెన్షన్ విధానం ఎంతో కీలకమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బందారు శేఖర్, ఉపాధ్యాయులు భాస్కర్,లత, స్నేహ, హరీష్, శ్రీనాథ్, లింగయ్య పాల్గొన్నారు.

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఆత్మకూర్ సర్పంచ్



**ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ (01) జనంసాక్షి** మంగళవారం రోజు న మండల కేంద్రంలోని ఖఓ ాఉఖీఎ జిఖఉఖా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆత్మకూర్ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, పాఠశాలలో అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం మాకసుత్ అలీ , ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ , స్కూల్ చైర్మన్ ఎలిమినేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడే తుంగతుర్తి లో కాంగ్రెస్ దగా పాలన వైఫల్యాలపై నిరసన కార్యక్రమం



**తుంగతుర్తి సెప్టెంబర్ 1(జనంసాక్షి)** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ప్రజలు సుఖశాంతులు లేక అనేక ఇబ్బందులు పడడంతో పాటు ప్రజాపాలన పూర్తిగా వైఫల్యం చెందిందని దానికి నిరసనగా నియోజకవర్గస్థాయిలో నేడే తుంగతుర్తిలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు తాడికొండ సీతయ్య అన్నారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ1000రోజుల దగా పాలన వైఫల్యాలపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అలవికాని వాగ్దానాలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు హాజవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. సర్పంచ్ లు మేడదుల రమేష్. మాతంగి వెంకటమ్మ కరుణాకర్. శ్రీనివాసరెడ్డి. మండల నాయకులు గుడిపాటి వీరయ్య గోపగాని రమేష్. మల్లెపాక రాములు మాజీ సర్పంచ్ విరోజీనాయక్.పూర్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకం

**డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ**



**గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశాలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఆశా తమ పరిధిలోని కుటుంబాలను నిరంతరం సందర్శిస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సేవలు అందించాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల టార్గెట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ముఖ్యంగా గర్భిణీల ముందస్తు నమోదు, సంస్థాగత ప్రసవాలు, టీకాకరణ, కుటుంబ నియంత్రణ, ఎన్సీడీ స్క్రీనింగ్, టీబీ గుర్తింపు, మాతా–శిశు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా సమన్వయంతో పనిచేసి గరిడేపల్లి మండలాన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలులో ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నరేష్, ఆశా డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ ఉపేందర్, సీహెచ్వో భాస్కర్ రాజు, హెల్త్ సూపర్వైజర్ రంగమ్మ, ఎంఎల్ హెచ్ పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

**బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్**



**తుంగతుర్తి సెప్టెంబరు 1 (జనంసాక్షి)** ప్రజా సమస్యలపై బిజెపి నాయకులు ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్యని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ అన్నారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై నల్లగొండ జిల్లా భాజపా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం ఆయన ఖండించారు, ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలు మరియు 22ఎ కుంభకోణంపై కాంగ్రెస్ సర్కారును భాజపా ప్రశ్నిస్తుండడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ నేతలు ఈ విధ్వంస పూరిత రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. భాజపా కార్యాలయాలు, నాయకుల ఇండ్ల పైకి దాడికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణ పెరుగుతుందని అన్నారు.

### మర్రిగూడలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**మర్రిగూడ, సెప్టెంబర్1 (జనంసాక్షి)** నల్గొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఆందోళనకు సిద్ధమైన బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మర్రిగూడ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టకుండా పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని మర్రిగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పందుల రాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా బీజేపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదని, బీజేపీ కార్యకర్తలు భయపడబోరని ఆయన హెచ్చరించారు.

### ఓర్వలేక నే ప్రజాపాలనపై బిఆర్ఎస్ దుష్ప్రచారం

**కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్**



**తుంగతుర్తి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం లోని ప్రజాపాలన ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలనుచూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానీ మాను కోవాలని తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్ అన్నారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ పాలన కంటే వెయ్యి రోజుల ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పాలన భేష్ అని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అధికారం ఒకే వ్యక్తి, ఒక కుటుంబం చేతుల్లో కేంద్రీకృతమై ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడ్డాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన ను ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానిదని అన్నారు. వెయ్యి రోజుల ప్రజా పాలనపై రాష్ట్రంలోని ఏ ఇంటికి వెళ్లినా, ఏ ఆడ బిడ్డను, ఏ రైతును అడిగినా చెబుతారని అన్నారు.వెయ్యి రోజుల ప్రభుత్వం ఏం చేసిందంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. వాళ్లకు కళ్లుండి కనబడడంలేదా? చెవులుండి వినబడడంలేదా?" అని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. వెయ్యి రోజుల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రజాభిమానం పొందారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పదేళ్ల పాలనలో సామాన్య ప్రజల గొంతుక కు విలువ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజాధరణ పొందిందని అన్నారు.బిఆర్ఎస్ తన 10 ఏళ్ల వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికే, ప్రభుత్వంపై బురద జల్లేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మాని రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరించాలని హితవు పలికారు.

# బీఆర్ఎస్ పోరుబాటను విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిన అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ పోరుబాటకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి తెలిపారు. నేడు ఆలేరు పట్టణంలో 420 హామీల వైఫల్యాన్ని నిరసిస్తూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు వెయ్యి రోజులు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



మహిళలకు రూ.2,500 ఏమైందనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందజేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతుబంధు విషయంలో కూడా స్పష్టత లేకుండా రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు.రైతులకు అవసరమైన సమయంలో రైతుబంధు అందడం లేదని, రైతు బీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మరోవైపు యూరియా, డీఏపీ కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ఎరువుల కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.రైతు కూలీలకు రూ.12,500 ఆరు నెలలకోసారి ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు, బీసీలు, మహిళలు, రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 13 ఏళ్ల పాటు నిరంతరం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.ప్రజల తరఫున బీఆర్ఎస్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఆరే శ్రీధర్ గౌడ్, సతీష్ భట్, వాసం రమేష్, రాజేష్ యాదవ్, గాదపాక క్రాంతి, నరసింగం పురుషోత్తం, మోతే నరసింహులు, ఎషబోయిన లింగం యాదవ్ సయ్యద్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం

## రైతు ధర్నా పేరుతో మిర్యాలగూడకు వస్తే నిరసన తప్పదు: కాంగ్రెస్ నేతల హెచ్చరిక

**జనంసాక్షి మిర్యాలగూడ:**

రైతు ధర్నా పేరుతో ఈ నెల 3న మిర్యాలగూడకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్న నేపథ్యంలో అయన పర్యటన ని అడ్డుకొని తీరుతామని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న రైతు సంక్షేమ అంశాలపై సమాధానం చెప్పిన తర్వాతే మిర్యాలగూడ లో అడుగు పెట్టాలని,ధర్నాల గురించి మాట్లాడాలని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు ఏక కాలం లో లక్ష రూపాయలు ఋణ మాఫీ చేస్తామని చెప్పి ఎందుకు అందరికి చెయ్యలేదో చెప్పాలన్నారు.కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకొని తిన్న కేటీఆర్ రైతు సమస్యల గురించి ధర్నా చెయ్యడం విడ్డురంగా ఉందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు . రాజకీయ లబ్ధి కోసం రైతుల సమస్యలను అడ్డుపెట్టుకుని ఆందోళనలు చేయడం సరికాదన్నారు.కేటీఆర్ మిర్యాలగూడ పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. రైతుల పేరుతో రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండు నరేందర్ గౌడ్, రెగట్టి రవీందర్ రెడ్డి, కొర్ర నాగు నాయక్, పట్టణ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్ర కుమార్, మొయిజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, పొదిల శ్రీనివాస్, గాయం ఉపేందర్ రెడ్డి,సర్పంచ్ లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఇంటికి సంక్షేమ ఫలాలు స్మార్ట్ రేషన్ కార్డులతో భరోసా

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## దేవరకొండ నియోజకవర్గంలో 15,445 మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):**





పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం 1000 రోజుల పాలన లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం ఏటీఎం కార్డును పోలిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో 15,445 నూతన రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 32 వేల మందిని కొత్తగా రేషన్ కార్డుల్లో చేర్చినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సున్నా వడ్డీ రుణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులను డూప్లికేట్ చేయడానికి అవకాశం లేదని, కార్డు వివరాలు చౌకధరల దుకాణాల్లోని టీ-పాస్ మెషీన్లలో కూడా నమోదై ఉంటాయని తెలిపారు. లబ్ధిదారులు కార్డులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. రేషన్ కార్డు ద్వారానే సన్నబియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో 15,445 మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందించామని, కార్డుదారులందరికీ ప్రతినెల సన్నబియ్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## పీఆర్సీ, పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్

**కోదాడ టౌన్ సెప్టెంబర్ 01 ( జనంసాక్షి );**

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం,తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.టీఎన్జీవో కోదాడ అధ్యక్షులు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్,కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా గడ్డం చిరంజీవి మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంగా మారిందని,తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను అమల్లోకి తేవాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకట నగేష్, ట్రెజరర్ మహేష్,నాయకులు పులి శ్రీను, పవన్, ముస్తఫా,విక్రమ్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## ఏఐకేఎంఎస్ మండల సమావేశం

**ములకలపల్లి సెప్టెంబర్ 1 జనంసాక్షి :**
అఖిల భారత రైతు కూలి సంఘం ములకలపల్లి మండల కార్యవర్గం సమావేశం మంగళవారం గుట్టగూడెం లో మడిమి చంద్రం అధ్యక్షతన జరిగింది. ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రా రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఉమర్, జిల్లా కమిటి సభ్యులు కుంజ కృష్ణ పాల్గొన్నారు. సెప్టెంబర్ 8, 9 తేదీలలో మంచిర్యాలలో జరుగు రాష్ట్ర మహాసభలకు మండలం నుండి 5 గురు ప్రతినిధులు పాల్గొంటారని, అదేవిధంగా సెప్టెంబర్ 28న తేదీన ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు భారీగా జన సమీకరణ జరగాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఈసం చంటి, దుబ్బ వెంకటేశ్వర్లు, సీతారాములు, ముదిగొండ మల్లయ్య, సవల్ల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శిరీష హంతకుడికి కఠినంగా శిక్ష విధించాలి




**ములకలపల్లి సెప్టెంబర్ 1 జనంసాక్షి :**
నర్సు ఊకే శిరీష పై జరిగిన హత్య ఉదంతానికి నిరసనగా మంగళవారం మండల కేంద్రములో సిఐటియు, ఎస్ఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఆదివాసీ మహిళల కు రక్షణ కరువైందని అన్నారు. ప్రభుత్వం ఒక 1 కోటి రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పాయం అమల, సిఐటియు నాయకులు దుబ్బ ధనలక్ష్మి, ప్రియాంక, పొన్నారి, సీత,వెంకట రమణ,రమాదేవి,ఈశ్వరి,అనిత,కీసరి జయ, సుజాత, కొర్రి పద్మ,మీనా, పావని,లాల్ బి,శైలెజ, జ్యోతి, నాగమణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు




**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్01 (జనంసాక్షి) :**
సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని ఆదర్శ క్రీడా పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. పీఆర్‌సీని తక్షణమే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లో బీజేపీ నాయకుల ధర్నా..



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**
యాద్రాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో బీజేపీ నాయకులు ధర్నా చేశారు.బీజేపీ నాయకుల ఇండ్లపై, బీజేపీ కార్యాలయాలపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని నిరసిస్తూ యాదగిరిగుట్ట బస్ స్టాండ్ కి ఎదురుగా ప్రధాన రహదారిపై ధర్నా చేశారు యాదగిరిగుట్ట బిజెపి నాయకులు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యాలయం అలాగే నల్గొండ బిజెపి అధ్యక్షుని ఇంటి మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం, దేశంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ ను పట్టించుకునే నాథుడు లేదు. ఎన్నికల హామీలు విఫలమైనాయి దీని దృష్టి మరలచేందుకు ఈరోజు కాంగ్రెస్ గుండా లు ఇలాంటి భౌతిక దాడులకు తెగబడుతున్నారు. ఎట్లాగూ మళ్ళీ గెలిచే అవకాశం లేదు, గెలుస్తామని నమ్మకం లేదు. అందుకని దోచుకోవాలని చెప్పి ఈరోజు కాంగ్రెస్ మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ ప్రయత్నిస్తున్నారు. దీన్ని అడ్డగిస్తున్న బిజెపికి కడుపు మంటగా ఉండి ఈరోజు ప్రజల దృష్టి మరలచేందుకు ఇలాంటి దాడులను ప్రేరేపిస్తున్నారు. బిజెపి గనుక తిరిగి దాడులు చేస్తే కాంగ్రెస్ పార్టీలో ఏ లీడర్ మా ముందు నిలబడలేరు అని చెప్పి సందర్భంగా హెచ్చరిస్తా ఉన్నాం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యాంసుందర్, బెల్దే అశోక్, బందారం మల్లేష్, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి, మహేష్ గౌడ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, పలుగుల సురేష్, ఉపాధ్యక్షులు ఆలేటి కర్ణ , చిత్తర్ల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు రంగ సత్యం ,రవీందర్ రెడ్డి, నల్ల వాసు, నంగునూరి భాను,శివ, వంశీ, శ్రీశైలం, అజయ్, వినోద్, ఉమేష్, శ్యామ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల డిమాండ్లపై నిరసన గళం

**ఖమ్మం రూరల్, సెప్టెంబరు 1 (జనంసాక్షి ):**
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన గళం చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జీ.పీ.ఓలు, కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో తమ నిరసనను తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయభాస్కర్, జీ.పీ.ఓలు సీహెచ్ నాగేంద్రబాబు, యం. కోటేశ్వరరావు, కె. బాలమురళికృష్ణ, బంక భాస్కర్, వనం శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ వసంత, జూనియర్ అసిస్టెంట్లు నసీరుద్దీన్, రమేష్‌రెడ్డి, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో సమస్యల వలయం

- ○మూడు నెలలు గడిచినా విద్యార్థులకు అందని యూనిఫాంలు.. టై, బూట్లు, బెల్టు ఊసే లేదు
- ○మరుగుదొడ్లు లేక అవస్థలు.. పిచ్చిమొక్కలు, దోమల బెడద.. విషసర్పాల భయం
- ○సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**బీఆర్ఎస్ నాయకుడు కొమ్ము వీరబాబు**

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**
మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు కొమ్ము వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పలువురు విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలు, టైలు, బూట్లు, బెల్టులు అందకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం అందించే యూనిఫాం, బూట్లు తదితర సామగ్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచే విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించాల్సి ఉండగా, నెలలు గడుస్తున్నా పంపిణీ జరగకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులందరికీ యూనిఫాంలతో పాటు టై, బూట్లు, బెల్టులను అందించాలని డిమాండ్ చేశారు.

**మరుగుదొడ్లు లేక విద్యార్థులకు అవస్థలు**

మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తగినన్ని మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరబాబు తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఇబ్బందులు పడుతున్నా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

**పిచ్చిమొక్కలు.. దోమల బెడద**

వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలల పరిసరాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగిపోవడంతో పారిశుద్ధ్య సమస్య నెలకొంటోందని తెలిపారు. దీంతో దోమల బెడద పెరిగి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాఠశాలల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.

**విషసర్పాల భయం**

పాఠశాల పరిసరాల్లో గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో విషసర్పాలు సంచరించే ప్రమాదం ఉందని, దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు




భయాందోళనకు గురవుతున్నారని వీరబాబు తెలిపారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే పాఠశాలల పరిసరాలను పరిశుభ్రం చేయాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సురక్షితమైన వాతావరణం, కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యూనిఫాంలు, టైలు, బూట్లు, బెల్టుల పంపిణీతో పాటు మరుగుదొడ్ల సమస్య, పారిశుద్ధ్యం, దోమలు, విషసర్పాల బెడదను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కొమ్ము వీరబాబు కోరారు.

## డీసీసీ కార్యదర్శిగా దుంపటి నగేష్‌కు అవకాశం

**మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నగేష్**

**ఖమ్మం , సెప్టెంబర్ 1, (జనంసాక్షి) :**
పాపటపల్లి మాజీ సర్పంచ్ దుంపటి నగేష్‌కు డీసీసీ కార్యదర్శిగా అవకాశం కల్పించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణను నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దుంపటి నగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు.డీసీసీ కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణలకు నగేష్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తానన్నారు. నగేష్‌కు డీసీసీ కార్యదర్శి పదవి లభించడంపై పాపటపల్లి, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేన అధ్యక్షురాలు తారా దేవి, రఘునాథపాలెం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి రమ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుంపటి లక్ష్మణ్, కరాటే వేణు, దుంపటి సందీప్, వెంకట్, కార్తీక్, శ్రావణ్, చైతన్ తదితరులు పాల్గొన్నారు.






## సిపిఎస్ విద్రోహ దినం నిరసన

**టేకులపల్లి,సెప్టెంబర్ 1(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ పిలుపు మేరకు మంగళవారం టేకులపల్లి మండలంలోని బోడు ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో సిపిఎస్ విద్రోహ దినం సందర్భంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసనతెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథీరామ్ నాయక్ పాల్గొన్నారు.సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు రావలసిన తెలంగాణ ఉద్యోగుల రెండోవ పి ఆర్ సి, ఆరు డీ ఏ లను వెంటనే అమలు చేయాలని హాథీరామ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, దేవిలాల్, కిషోర్, శంకర్, చంద్రరావు,లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉమ, పోటమ్మ,జ్యోతి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతిగా వెయ్యి రోజుల ప్రజా పాలన

### - టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు..



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 01 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు మాట్లాడుతూప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మిస్తూ, సంక్షేమాన్ని విస్తరిస్తూ, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. 21 వేల కోట్ల రుణమాఫీ, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, రైతు భరోసాటి లాంటి అనేక పథకాలతో పేదల పక్షపాతిగా ఈ వెయ్యి రోజుల పాలన సాగిందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చినా, వడ్డీలు కడుతూనే అభివృద్ధి చేస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానిదేనని మంగళవారం ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



**కామేపల్లి,సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐ టియు కామేపల్లి మండల ఏడవ మహాసభ భూక్య రమణ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభలో బిల్డింగ్ వర్కర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మాచారి ముదాం శ్రీను పి రమ్య పాల్గొని. ప్రసంగిస్తూ బిల్డింగ్ రంగం కార్మికులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని వారికి అర్హులైన వారందరికీ ఇన్సూరెన్స్ ఇవ్వాలని 60 సంవత్సరాల దాటిన వాళ్ళకి 5000 పెన్షన్ ఇవ్వాలని లేబర్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి వర్తింపచేయాలని కార్మికులకు రక్త పరీక్ష నిలుపుదల చేయాలని లేబర్ ఇన్సూరెన్స్ లో 90 రోజుల ను తొలగించాలని డైరెక్ట్ కార్మికులను గుర్తించి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్ లను లేబర్ చట్టం ద్వారా ఇవ్వాలని కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాధావత్ శ్రీను రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గీ కృష్ణ కొత్తపల్లి ఉపేందర్ పింగళి రామ్మూర్తి నాగేశ్వరరావు ధరావత్ కోటేశ్వరావు ఎస్కే ఫరీద్ తాలూరి నాగయ్య ఏనుటి శీను శాంతయ్య ప్రభాకర్ చాందు జానీ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**జనం సాక్షి సెప్టెంబర్ (01) ఆత్మకూర్ (ఎం)** మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఉపేంద్ర తల్లి సక్కుబాయి మంగళవారం రోజున మృతి చెందారు. ఈ మరణ వార్తను తెలుసుకొని మృతురాలు సక్కుబాయి పార్థివ దేహాని ప్రముఖ పారిశ్రామిక వేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ రిటైర్డ్ అంగన్వాడీ ఉద్యోగి సక్కుబాయి మరణ వార్త తెలియగానే చాల్గ్రాభ్రాంతికి గురయ్యానని అన్నారు . వారు అంగన్వాడీ కేంద్రానికి అందించిన సేవలను కొనియాడారు . వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ఉపాధ్యాయులు , మృతురాలి కుటుంబ సభ్యులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ దాడికి నిరసనగా ధర్నాకు బయలుదేరిన బిజెపి నాయకుల అరెస్ట్




**మాడుగులపల్లి,సెప్టెంబర్ 1 (జనంసాక్షి ):** నల్గొండలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ మాడుగులపల్లి మండల బిజెపి నాయకులు నిరసనకు దిగారు జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన బిజెపి నాయకులను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాలు జరిపిన దాడికి నిరసనగా శాంతియుతంగా ధర్నాకు వెళ్తుంటే పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం దారుణమన్నారు ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు అరెస్టయిన వారిలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, బిజెపి జిల్లా నాయకులు ఉయ్యాల నరసింహ గౌడ్, మండల అధ్యక్షుడు ఇటికాల జాన్ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడు పల్నాటి రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, నాయకులు రాచకొండ దశరథ, మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షుడు రాజవరపు గురుస్వామి, బూత్ అధ్యక్షుడు అలుగుబెల్లి శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులు కేశబోయిన సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.



## వర్షిత్ రెడ్డిని పరామర్శించేందుకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

**గుర్రంపోడు సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో ఇల్లు ధ్వంసం కావడంతో పాటు, తన తల్లితో సహా కుటుంబ సభ్యులు భౌతిక దాడికి గురైన నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డిని పరామర్శించేందుకు నల్గొండకు బయలుదేరిన గుర్రంపోడి? మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళు న్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందుగానే గృహనిర్బంధం చేసిన పోలీసులు, అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.పోలీసుల అదుపులోకి తీసుకున్న వారిలో కట్టెకోల రామకృష్ణ, జినుకాల వెంకటేష్, తూటిపల్లి రామకృష్ణ, రవి, నాగరాజు, శివాజీ, సురేష్ తదితరులు ఉన్నారు.ఒకవైపు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డి కుటుంబంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, బాధితుడిని పరామర్శించేందుకు వెళ్తున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకోవడం ఏమిటని బీజేపీ నాయకులు ప్రశ్నించారు.దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్బంధాలను ఎత్తివేసి బీజేపీ నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఈ నెల 4న డబ్ల్యూజెఐ విస్తృత స్థాయి సమావేశం

### సభ్యత్వాల నమోదు, జర్నలిస్టుల సమస్యలపై చర్చ



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఈ నెల 4న 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' (డబ్ల్యూజెఐ) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ తెలిపారు. ఖమ్మంలోని ఎన్.ఎస్.పి రామాలయం ఫంక్షన్ హాల్లో ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా సంఘంలో చేరిన సభ్యుల నుండి అంగీకార పత్రాలను స్వీకరించడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కొత్తగా డబ్ల్యూజెఐలో చేరాలని భావిస్తున్న జర్నలిస్టులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డబ్ల్యూజెఐ దేశంలోని 16 రాష్ట్రాల్లో బలమైన సంఘంగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. ఇది జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం మరియు వృత్తి పరమైన గౌరవం కోసం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే (దేశంలో మొదటిది) రెండో అతి పెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) కు అనుబంధంగా పని చేస్తున్న ఈ సంఘం, జర్నలిజంలో జాతీయ దృక్పథాన్ని, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆనంద్ తెలిపారు.

# బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణను బహిష్కరిస్తాం

### విగ్రహం పేరుతో అక్రమవాసులు.. మాదిగ జాతిని అవమాన పరుస్తున్న నాయకులు..

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** పాల్వంచలో సెప్టెంబర్ 4న జరగనున్న ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంతో మాదిగ జాతికి ఎలాంటి సంబంధం లేదని, ఈ కార్యక్రమాన్ని మాదిగ జాతి బహిష్కరిస్తుందని పాల్వంచ మండల మాదిగ సంఘం నాయకులు మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిగ్రహం పేరుతో కొందరు వ్యక్తులు గత కొంతకాలంగా మాదిగ జాతి పేరును తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. జాతి ఐక్యత కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం విగ్రహ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.మాదిగ జాతి గౌరవాన్ని కించపరిచే చర్యలను ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. మాదిగ జాతి పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ నేటి వరకు విగ్రహావిష్కరణ చేయకుండా కాలం గడుపుతూ ఉంటున్నారని పాత విగ్రహాన్ని డబ్బులకు




అమ్మారని తెలిపారు. ఈ సమావేశంలో వానపాకల రాంబాబు, కటుకూరి శేఖర్‌బాబు, అల్లూరి సాంబశివరావు, పొట్టపింజర బ్రహ్మానందరావు, కొత్తపల్లి శ్రీను, మోదుగు వెంకన్న, గుండెపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలను పిల్లలకు ఉగ్గుపాలతోనే పోయాలి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**

జమాతే ఇస్లామి హింద్ వెస్ట్ శాఖ ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ లో గల జమాత్ కార్యాలయంలో ప్రవక్త ముహమ్మద్ (స) వారి జీవితం మరియు బోధనలు అంశం పై మహిళా విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. రేహానా (ఐఎంఏ ప్రెసిడెంట్) మాట్లాడుతు మన జీవితానికి ఒక లక్ష్యం ఉండాలి దేవుడు మనకి పుట్టించిన ఈ పుట్టుక సార్ధకం కావాలి అంటే ఈ జీవితాన్ని ఒక పరీక్ష లాగా భావించి 100% మార్కులు వచ్చే విధంగా ఉండినట్లయితే మన తోటి వారికి పాఠం లభిస్తుంది, 48 డివిజన్ మాజీ కౌన్సిలర్ గోవిందమ్మ మాట్లాడుతు అందరికీ సాయం చేసి వారితో మంచిగా మెలిగే వారిని దేవుడు మెచ్చుకుంటాడు హిందూ ముస్లిం భాయి భాయిగా మెలగాలి అని చెప్పారు జాగృతి ఎన్జీవో మెంబర్ మాధవి మాట్లాడుతు తల్లిగా మన ప్రధాన బాధ్యత మనం మన పిల్లలకు మంచి సంస్కారాలు ఇస్తే మన దేశం ఇతర దేశాల కంటే ఉన్నతంగా ఎదుగుతుందని అన్నారు. జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సమ్రిన్ ప్రవక్త ని ఆదర్శంగా తీసుకొని మన జీవితాన్ని గడపాలి ఆడవారు మన హద్దుల్లో ఉండి ఎంత విజయాన్ని అయినా సాధించవచ్చు సమాజం మారాలంటే ముందుగా మనం మారాలి అన్నారు అనంతరం . జమాతే ఇస్లామి హింద్ నగర శాఖ అధ్యక్షురాలు అస్మా అంజుమ్ మాట్లాడుతు మానవాళిని సన్మార్గంలో నడిపించేందుకు ఎందరో ప్రవక్తలను అల్లాహ్ అవతరింపచేసాడు వారిలో చివరి ప్రవక్త మహప్రవక్త ముహమ్మద్(సఅసం) అని అన్నారు. కొంతమంది భావిస్తున్నట్లు ఆ మహనీయుడు కొందరివారు కాదు, అందరివారు మానవాళి మొత్తానికీ మార్గదర్శిం అన్నారు. జమాతే ఇస్లామి హింద్ పిఆర్ కన్వీనర్ హాజీరా మాట్లాడుతూ ఈనాడు మానవ సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు ప్రవక్త వారి ఉపదేశాల్లో పరిపూర్ణ పరిష్కారం ఉంది మానవుంతా ఒక్కటే, అందరి దేవుడు ఒక్కడే అన్నది ఆయన ప్రధాన సంధేశం అన్నారు. షోబే అలిమత్



సభ్యురాలు ఖాసిమా షాహిన్ మాట్లాడుతు తల్లిపాదాల క్రింద స్వర్గం ఉంది. ఆమెను ప్రేమించి, సేవించి మాత్రమే స్వర్గార్హత సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు తమ సంతానానికి ఉత్తమ విద్య నేర్పించాలని, నైతిక విలువలను ఉగ్గుపాలతో పోయాలని భావితరాల సంక్షేమానికి ఇది చాలా అవసరమని ప్రవక్త చెప్పారన్నారు. వెస్ట్ ఉపాధ్యక్షురాలు నుస్రత్, నూర్జహాన్, ఆమెనా , సాజిదా . షాజియా , జబీన్ దిల్షాద్, ముంతాజ్ మహిళా విద్యావేత్తలు పాల్గొన్నారు.



# పది రోజుల్లో పందుల సంచారాన్ని కట్టడి చేయాలి

**మధిర, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇళ్ల మధ్య, ప్రధాన రహదారులపై పందులు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత , మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ మంగళవారం చర్యలకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపకందారులు, యజమానులను పిలిపించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పందులను ఇళ్ల మధ్య, రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయడం వల్ల ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు, చైర్ పర్సన్ వారికి వివరించారు. పది రోజుల్లోగా పందుల సంచారాన్ని పూర్తిగా కట్టడి చేయాలని, లేనిపక్షంలో మున్సిపల్ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చైర్ పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ హెచ్చరించారు.

దీంతో పందుల యజమానులు స్పందిస్తూ, పది రోజుల్లో పందులను కట్టడి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని రాతపూర్వకంగా హామీ పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్కి అందజేశారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, రహదారులపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ పరిధిలో పందుల సంచారాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

### చెయ్యి చెయ్యి కలుపుదాం

# ఊరి బడిని అభివృద్ధి చేద్దాం

**కల్లూరు సెప్టెంబర్1( జనం సాక్షి)**

మర్లపాడు గ్రామం లో సుమారు 50 సంవత్సరాల చరిత్ర కలిగి ఎందరో విద్యార్థులకు విద్యనందించి ఉజ్వల భవిష్యతుకు పునాది వేసిన మన ఊరి బడి ఋణం తీర్చుటకు,మౌళిక వసతులు కల్పించుటకు ప్రతి ఒక్క పౌరుడు ముందుకు రావాలని గ్రామ సర్పంచ్ రాచబంటి కృష్ణ ,మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు సభ్యులు కట్టా అజయ్ బాబు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. దాతలు జగదభి సీతా రామరాజు జగదభి పూర్ణ చందర్ రాజు సహకారం తో రూ,10, 000వేలు వెచ్చించి సుమారు 85 మంది విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు పంపిణి చెయ్యడం జరిగింది. అదే విదంగా రెడ్డిచర్ల వెంకమ్మ రాజు సహకారంతో సుమారు రూ ,10,వేలు వెచ్చించి 15 కుర్చీలను పాఠశాలకు అందజేశారు. దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు రామరాజు ,ముత్తారావు, వీరయ్య , గర్నెపూడి పిచ్చయ్య, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్త జీవో కోసం చర్లలో గోండ్వానా సంక్షేమ పరిషత్ 48 గంటల దీక్ష

- **జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవో తీసుకువచ్చి చట్టం చేయాలి**
- **ఏజెన్సీలో ఉపాధ్యాయ ఖాళీలను ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి**

**చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):**

గోండ్ ఆదివాసీ జాతికి మేలు చేసే విధంగా ప్రభుత్వం జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవోను తీసుకువచ్చి రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. అలాగే ఐటీడీఏ పరిధిలోని ఉపాధ్యాయ ఖాళీలను ప్రత్యేక డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని కోరారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కింద దుమ్మగూడెం, చర్ల మండలాల్లోని ప్రభుత్వ భూములకు ఎల్టీఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరులకు లక్షల రూపాయల నష్టపరిహారం పంపిణీ చేసిన వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం చర్ల బస్టాండ్ సెంటర్లోని కొమరం భీం విగ్రహం వద్ద 48 గంటల రిలే దీక్షకు శ్రీకారం చుట్టారు. సోంది వీరయ్య దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఉయికా శిరీష మృతికి సంతాపంగా ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సోంది వీరయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ మహిళలను లక్ష్యంగా చేసుకుని అత్యాచారాలు, మానభంగాలకు పాల్పడుతున్న వారిపై పాలక ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఆదివాసీ మహిళలపై దాడులకు పాల్పడే వారికి భయం కలిగేలా కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. భద్రాచలం కేంద్రంగా రెండు దశాబ్దాలుగా ఆదివాసీలను చైతన్యపరుస్తూ ఉద్యమాలు నిర్వహిస్తున్నామని సోంది వీరయ్య తెలిపారు. ఆ ఉద్యమాల ఫలితంగానే ఎంతోమంది ఆదివాసీ నిరుద్యోగులు జీవో నంబర్ 3 ద్వారా ఉద్యోగాలు పొంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. 1998 నుంచి 2017?18 వరకు జీవో నంబర్ 3పై సుప్రీంకోర్టులో కేసు కొనసాగిందని గుర్తుచేశారు. ఏజెన్సీ ప్రాంత యువత ఉద్యమాలు చేయకపోతే భవిష్యత్తులో ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి రోజు రిలే దీక్షకు ముమ్మినేని అరవింద్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సీహెచ్ రామ్మూర్తి, మండల కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ మేలు మరువలేంఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మూడు దశాబ్దాల క్రితం విప్లవాత్మకమైన, చారిత్రాత్మక పాలన అందించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు దక్కుతుందని సోంది వీరయ్య అన్నారు. ఆయన చేపట్టిన సంస్కరణలకు మండల వ్యవస్థ సజీవ సాక్ష్యమని పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆదిలాబాద్ జిల్లాలోని గోండు గూడేలను సందర్శించిన సమయంలో గోండుల పేదరికం, విద్య, నిరుద్యోగం, అమాయకత్వాన్ని చూసి చలించిపోయారని తెలిపారు. గోండు, ఆదివాసీ గూడేల్లో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ జీవో నంబర్ 275 ద్వారా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలను ప్రారంభించారని చెప్పారు.

అదే గ్రామం, గూడేనికి చెందిన నిరుద్యోగులను ఉపాధ్యాయులుగా నియమించాలని ఆదేశించడంతో గిరిజన సంక్షేమ శాఖ 1986 నవంబర్ 6న జీవో నంబర్



275ను జారీ చేసిందన్నారు. ఆదివాసీలకు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు కల్పించేందుకు 19 జీవోలు జారీ చేశారని తెలిపారు. అప్పటి ప్రభుత్వ కార్యదర్శి వైఎస్ఆర్ శంకరన్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వంద శాతం ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలు జారీ చేశారని పేర్కొన్నారు. దీని ఫలితంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉపాధ్యాయులు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు, పోలీస్, అటవీ శాఖ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితర ఉద్యోగాలు ఆదివాసీలకు లభించాయని తెలిపారు. అయితే ఆదివాసీ నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలు, ప్రభుత్వ ఫలాలు ఇతర వర్గాలకు దక్కుతున్నాయని ఆరోపించారు. గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర హైకోర్టులో డబ్ల్యూపీ నంబర్ 20239/2000 ద్వారా న్యాయపోరాటం చేసి జీవో ఎంఎస్ నంబర్ 3 సాధించినప్పటికీ ఆదివాసీలకు దక్కాల్సిన ఉద్యోగాలు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు.

అందువల్ల జీవో ఎంఎస్ నంబర్ 3 స్థానంలో ప్రభుత్వం కొత్త జీవో తీసుకువచ్చి అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం చేయాలని కోరారు. దశలవారీ ఉద్యమంగోండ్ ఆదివాసీలకు మేలు చేసే జీవోలు తీసుకురావడంతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం గోండ్వానా సంక్షేమ పరిషత్ దశలవారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని సోంది వీరయ్య తెలిపారు. ఇటీవల చర్ల మండలంలోని ఎదురుగుట్టల వద్ద ఉన్న సమ్మక్క?సారలమ్మ ఆలయం నుంచి భద్రాచలం వరకు పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు. ప్రస్తుతం 48 గంటల రిలే దీక్ష చేపట్టామని, తమ డిమాండ్లను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. డిమాండ్లు సాధించే వరకు అలుపెరుగని రీతిలో దశలవారీ పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో పాల్గొన్న వారుజీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు బీరబోయిన శేఖర్, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు గొంది లీలాప్రసాద్, బీరబోయిన అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరపా అంజిబాబు, మండల అధ్యక్షుడు కాయం శ్రీనివాసరావు, మండల కార్యదర్శి పాయం సన్యాసి, సున్నం సుబ్బయ్య, యాలం నరసింహారావు, బీరబోయిన నాగయ్య, శ్యామల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చర్చకు రెడీ



- నాటి బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- చంద్రుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ

**చంద్రుగొండ, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** నాటి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో జరిగిన అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని చంద్రుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ సవాల్ విసిరారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో అక్కడక్కడా కొన్ని ఇళ్లు నిర్మించడం మినహా పేదలకు పెద్దగా ప్రయోజనం కలగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రుగొండ మండలంలో సుమారు 1,100 ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 2.50 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తికావస్తుండగా, రెండో విడతలో మరో రెండు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన పేదలు ఏ పార్టీకి చెందిన వారైనా ఇళ్లు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన రేషన్ కార్డుదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, క్వింటాలుకు రూ.500 బోనస్, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. త్వరలో అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని వెంకటరమణ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఆ ప్రచారాన్ని తిప్పికొడతామన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎక్కడికైనా, ఎప్పుడైనా చర్చకు వస్తే తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, ఇంకా రెండేళ్ల పాలన మిగిలి ఉందని, ఈ కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వెంగళరావు సాగర్ ప్రాజెక్టు అలుగు నిర్మాణం చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుమారు రూ.35 కోట్లతో అలుగు నిర్మాణానికి చర్యలు చేపట్టిన విషయం బీఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, దారం గోవిందరెడ్డి, కోడుమూరు దయాకర్, ఇస్లావత్ రుక్మిణి, బొర్రా సురేష్, ఫజల్ భక్ష్, కేశబోయిన నరసింహారావు, బడుగు కృష్ణవేణి, బుంగ శ్రీను, బడుగు శంకర్, సయ్యద్ అన్వర్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి కృష్ణయ్య, పులి సత్యం, మల్లం కృష్ణయ్య, చాపలమడుగు మనోహర్, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల కోసం మూడేళ్ల కెరీర్ రెడీనెస్ కార్యక్రమం..



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్01 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ మరియు లాంచ్ గర్ల్స్ సంస్థ సంయుక్తంగా రాష్ట్రంలోని 43 ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అటానమస్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినుల కోసం మూడేళ్ల కెరీర్ రెడీనెస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని లాంచ్ గర్ల్స్ ప్రోగ్రామ్ అసోసియేట్ ప్రియాంక విద్యార్థినులకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డా. జె. మాధవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు మొదటి సంవత్సరం నుంచే కెరీర్‌పై అవగాహన కల్పించి, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి వంటి రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయనున్నారు. 2026?27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం విద్యార్థినులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇందులో ఆత్మవిశ్వాసం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆర్థిక అవగాహన, డిజిటల్ లిటరసీ, వ్యక్తిత్వ వికాసం, వృత్తిపరమైన నైపుణ్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన ప్రాయోగిక నైపుణ్యాలను అందించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన నిపుణుల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కెరీర్ రెడీనెస్ కార్యక్రమ ఫ్యాకల్టీ సభ్యులు డా. ఎన్. శ్రీదేవి, ఎస్. విమల, ఎ. హారిక, కరీమా తబస్సుమ్ కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.

## గొర్రెలు,మేకలకు సీజనల్ వ్యాధుల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి



**పెనుబల్లి, సెప్టెంబర్ 1(జనంసాక్షి)** వర్షాకాలం, వాతావరణ మార్పుల కారణంగా గొర్రెలు, మేకల్లో వివిధ రకాల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున పశుసంవర్ధక శాఖ అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిఎంపిజిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు కోరారు. మంగళవారం పెనుబల్లి మండలం పాత కుప్పనగుంట్ల గ్రామంలో జీఎంపిఎస్ ఆధ్వర్యంలో జనరల్ బాడీసమావేశం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతి రావు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది రైతులు, పశుపోషకులు గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ సీజన్‌లో పశువులకు జ్వరం, దగ్గు, ముక్కు?కళ్ల నుంచి స్రావాలు, విరేచనాలు, నోటి పుండ్లు, చర్మంపై పొక్కులు వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. వ్యాధులు ఒక జంతువు నుంచి మరొకదానికి వ్యాపించే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పీపీఆర్ ఎంటరోటాక్సీమియా (ఈటి ), షీప్‌పాక్స్/గోట్‌పాక్స్ తదితర వ్యాధులకు అవసరమైన టీకాలు ఉచితంగా లేదా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నులిపురుగుల నివారణకు అవసరమైన డీవార్మింగ్ మందులను సకాలంలో అందించాలి. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స అందించేలా ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన మందులు, టీకాలు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉలాస భద్రయ్య, నూనె వెంకటేశ్వరరావు, గుంటూరు గోపాల్ రావు, గోను సైదులు, ఉలాస గోపి తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాల్సిందే

### పెన్షన్ విద్రోహ దినంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఖమ్మం ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో పెన్షన్ విద్రోహ దినం నిర్వహించారు. టీజీఈజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, భాగస్వామ్య సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల పెన్షన్ హక్కును పరిరక్షించాలని నినాదాలు చేశారు.

**ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు పాత పెన్షన్ విధానం కీలకం**

గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కల్పించడంలో పెన్షన్ విధానం అత్యంత కీలకమన్నారు. ఎన్నో సంవత్సరాలు ప్రభుత్వ సేవలో పనిచేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన, భద్రమైన జీవితం అందించేందుకు పాత పెన్షన్ విధానం అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల పెన్షన్ హక్కును ప్రభావితం చేసే విధానాలను ప్రభుత్వం పునఃపరిశీలించి, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీఈజేఏసీ నిరంతరం కృషి చేస్తోందని, అవసరమైతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ నెల 10న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఉద్యోగుల సభకు ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పెన్షన్ ఉద్యోగుల హక్కు**

టీజీఈజేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ అనేది కేవలం పదవీ విరమణ అనంతరం లభించే ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదని, ఉద్యోగులు, వారి కుటుంబాల భవిష్యత్ భద్రతతో ముడిపడిన హక్కు అని అన్నారు. ప్రభుత్వ సేవలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు పాత పెన్షన్ విధానం అవసరమన్నారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**పాత పెన్షన్ కోసం ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం**

టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల పెన్షన్ హక్కు కోసం సంఘటితంగా పోరాడతామని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు పెన్షన్ ఎంతో కీలకమని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. "ఉద్యోగుల కోసం ? మా స్వరం వినిపిద్దాం.. పాత పెన్షన్ సాధించుకుందాం" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ యువజన నాయకుడు రాకేష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ, టీజీఓ జిల్లా కార్యదర్శులు కొణిదెన శ్రీనివాస్, మోదుగు వేలాద్రి, యూటీఎఫ్ బాధ్యులు పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్‌కే రంజాన్, టీపీటీఎఫ్ నుంచి విజయ్, నాగిరెడ్డి, పెన్షనర్ల సంఘం బాధ్యులు ఎం. సుబ్బయ్య, రవికుమార్, రవి, రమణ యాదవ్, క్లాస్ ఫోర్ నుంచి బిక్కు, వెంకటరమణ, పంచాయతీరాజ్ నుంచి రాజేష్, టీఎన్‌జీఓల నుంచి వల్లపు వెంకన్న, కొమరగిరి దుర్గాప్రసాద్, ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం, తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, కోటపాటి రుక్మారావు, విజయ, కోమలి నాగిరెడ్డి, పరిష పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ కార్యకర్తల ఓపికను పరీక్షించొద్దు



పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు

**ఖమ్మం, కార్పొరేషన్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని యూత్ కాంగ్రెస్ గూండాలు ముట్టడించి, దాడికి పాల్పడటాన్ని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు మంగళ వారం ఒకప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బిజెపికార్యాలయంలో ఎవరూ లేని సమయంలో దాడి చేయడం సిగ్గుచేటు, అమానుషం అని మండి పడ్డారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలా దాడులకు పాల్పడటం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అంటూ దుయ్యాబట్టారు. యూత్ కాంగ్రెస్ గూండాలతో పెయింట్ పంపించి, బీజేపీ పార్టీ కార్యాలయం గేటుకు వేయించడం, రాజకీయ పతనానికి ఆరంభం అని దేవకి వాసుదేవరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పోలీస్ శాఖ వైకరి పట్ల హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా, చెంచాగిరి చేయడం యావత్ పోలీస్ శాఖకే మచ్చ తెచ్చే విధంగా ఉంది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ గూండాలు వచ్చి మా కార్యాలయంపై దాడి చేస్తుంటే, దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్రవహించడం బాధ్యతారాహిత్యం అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన హోంశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇలాంటి ఘటనలకు అవకాశం ఎలా కల్పిస్తున్నారో సమాధానం చెప్పాలని దేవకి వాసుదేవరావు డిమాండ్ చేశారు.

**బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దు**
మా కార్యకర్తల సహనాన్ని, ఓపికను పరీక్షించవద్దు. మేము రాజ్యాంగం, చట్టం పట్ల గౌరవం ఉన్నవాళ్లం... కాబట్టి శాంతిభద్రతలకు భంగం కలగకూడదని సంయమనం పాటిస్తున్నాం. మా ఓపికను పరీక్షిస్తే రెట్టింపు స్థాయిలో ప్రజాస్వామ్య బద్ధంగా కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం" అని హెచ్చరించారు.

**నల్లగొండ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ నల్లగొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించిన అనంతరం, రాజకీయంగా ఎదుర్కోలేక ఆయన కుటుంబ సభ్యులపై దాడికి ప్రయత్నించడం, ఇంట్లో సామాన్లు ధ్వంసం చేయడం దుర్మార్గమని అన్నారు. కాంగ్రెస్ గూండాల పై రౌడీషీట్ ఓపెన్ చేసి, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వకముందే ముందస్తు అరెస్టులు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని తెలిపారు. మేము రాజ్యాంగం పైన, చట్టం పైన గౌరవం ఉన్న వాళ్లం. శాంతిభద్రతలకు భంగం కలగకూడదని చాలా ఓపిక పడుతున్నాం. మా ఓపికను పరీక్షిస్తే రెట్టింపు కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం" అని దేవకి వాసుదేవరావు హెచ్చరించారు.



## కార్మికుల బకాయిలు చెల్లించాలి ఐ ఎఫ్ టి యు

**టేకులపల్లి, సెప్టెంబర్ 1(జనంసాక్షి):**
కోయగూడెం ఓసి లోని ఎల్. ఎస్. ఎన్ ఓ బి లో విధులు నిర్వహించిన కార్మికులకు రావాల్సిన ఈ.పి.యఫ్ వేతనాలు,బోనస్ తదితర సౌకర్యాలను తక్షణమే చెల్లించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్ ఎస్ ఎన్ ఓ బి మేనేజర్ శివ తో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులతో జరిగిన చర్చలలో ఆయన మాట్లాడుతూ ఓ బి పనులు పూర్తి అయినా సందర్భంగా కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎల్ ఎస్ ఎన్ నుండి కార్మికులకు రావాల్సిన బకాయిలపై లేబర్ అధికారులను, సింగరేణి అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని. అదే విధంగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ చర్చలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శిరీష కుటుంబాన్ని పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం

ములకలపల్లి సెప్టెంబర్ 1 జనం సాక్షి :
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఊకే శిరీష అత్యాచారం, హత్య ఘటన పై పలువురు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి చౌటుగూడెం చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి, దుఃఖ సముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జహీరుద్దీన్, తాండ్ర ప్రభాకర్ రావు, ఈర్ల రామ్మోహన్ రావ్, గాడి తిరుపతిరెడ్డి, పాలకుర్తి సమిత్, పాలకుర్తి రత్నభూషణం, సురభి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

### మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**చంద్రుగొండ, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చంద్రుగొండ మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు "పెన్షన్ విద్రోహ దినం"గా పాటించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కొత్త పెన్షన్ విధానంలో భవిష్యత్తుకు తగిన సామాజిక భద్రత లేదని అన్నారు. ఉద్యోగుల భవిష్యత్తుతో పాటు వారి కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ నాయకులు ఎస్. వెంకటేశ్వర్లు, ఎన్. వెంకటేశ్వర్లు, రాంసింగ్, లోకేష్, కే. సుధాకర్, యస్. రామకృష్ణమాచారి, ఏ. శ్రీను, బి. శ్రీను, ఎన్. కౌశల్య, బి. బద్రు, ఎం. చిరంజీవి, ఎం. అనూరాధ, టి. రాధా, జి. రాంబాబు, బి. అనిత, సేవా చందు, ఎం. శీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్య పోరాటం అవసరం: యాకూబ్

**గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):**
ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రమాదం ముంచుకొచ్చిందని వాటి పరిరక్షణకై ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ పిలుపునిచ్చారు. మంగళవారం గరిడేపల్లి లో కడప నాగమణి అధ్యక్షతన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ కార్మికుల హక్కులు పక్కన పెట్టి పాలకులు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఫిక్స్ టర్మ్ పేర్లతో పనిచేస్తున్న కార్మికులంతా సూపర్ వైజర్లు, ఆఫీసర్లు అనే బేధాలు లేకుండా కలిసి నడవాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు చట్టమైతే రైతులకు పేదలకు ఉచిత విద్యుత్ ప్రమాదంలో పడుతుందని సాధారణ ప్రజలకు కరెంట్ బిల్లులు పెరుగుతాయని అన్నారు. సింగరేణి బొగ్గు బ్లాకులను కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ అన్న తేడా లేకుండా ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఉమా, పోలేపల్లి బువ్వమ్మ, సుధ, ఏ. ధనలక్ష్మి, సుజాత, శ్రీలక్ష్మి, రమణ, జయమ్మ, నాగమణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో కంటి వైద్య శిబిరం

**ఎర్రుపాలెం, జులై 1 (జనంసాక్షి):**
ఎర్రుపాలెం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఎస్.ఓ, సరిత, ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఆర్ ఎస్ కే వారి సౌజన్యంతో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో పిల్లలకు కంటి పరీక్షల నిర్వహించి పలువురికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు పాఠశాలల్లో ఆర్ ఆర్ ఎస్ కే సంస్థ నుండి కంటి వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్ఓ సరిత వైద్యులు డాక్టర్ ప్రేమ్, డాక్టర్ రాగ, సంధ్యారాణి, మణెమ్మ, అశోక్, ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## నిరంతర అభివృద్ధితో గ్రామ సీమల పురోభివృద్ధి

- కెప్టెన్ బంజారాలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- పారిశుధ్య నిర్వహణ,డ్రైనేజీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అరెం అచ్చమ్మ

**కామేపల్లి,సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
నిరంత అభివృద్ధితోనే గ్రామ సీమలు పురోభివృద్ధి చెందుతాయని కెప్టెన్ బంజారా గ్రామ సర్పంచ్ అరెం అచ్చమ్మ వెల్లడించారు. మంగళవారం మండలంలోని కెప్టెన్ బంజారా గ్రామ పంచా యతీ లో డ్రైనేజ్,ఇంకుడు గుంటల నిర్మాణం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం పనులను భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమలాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెని రవి, పీఆర్ ఏఈ కేశవ్ , ఏపీవో శ్రీ రాణి, పంచాయతీ కార్యదర్శి రామ్‌లాల్,టీఏ భాస్కర్, పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# ఆగష్టు నెలలో 164 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

## ఆగష్టు నెలలో 6 లక్షల 28 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది




**మణుగూరు,సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** ఆగస్టు నెలలో తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల బొగ్గు ఉత్పత్తి పెరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పేర్కొన్నారు. మంగళవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్పత్తి ఉత్పాదకత పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 6 లక్షల 28 వేల 500 టన్నులకు గాను 10 లక్షల 33 వేల 873 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడమైనది. ఆగస్టు నెలలో సాధించిన ఉత్పత్తి 164 శాతం. అలాగే 01 ఏప్రిల్, 2026 నుండి 31 ఆగస్టు, 2026 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 38 లక్షల 39 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 52 లక్షల 77 వేల 227 టన్నులు సాధించడం జరిగింది అనగా 137 శాతం సాధించడం జరిగింది. ఆగస్టు నెలలో మణుగూరు ఏరియా 10 లక్షల 33 వేల 95 టన్నులను రవాణా చేయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్, 2026 నుండి 31 ఆగస్టు, 2026 వరకు ప్రోగ్రెస్సివ్ గా 53 లక్షల 38 వేల 525 టన్నులు రవాణా చేయడం జరిగింది. ఆగస్టు నెలలో ఓవర్ బర్డెన్ మన డిపార్ట్ మెంటల్ గా 10 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 106 శాతం తో 10 లక్షల 56 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్, 2026 నుండి 31 ఆగస్టు, 2026 వరకు 54 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 44లక్షల 2 వేల క్యూబిక్ మీటర్ల అనగా 82 శాతం తీయడం జరిగింది. పదవి విరమణ/మెడికల్ డెత్ అయిన ఉద్యోగులకు ఈ క్రింది విధంగా చెల్లింపులు చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్టేట్టు టీఎండి వెంకట రామారావు , ఏటిఎం (ఐఈడి) సిహెచ్.రాంబాబు , ఏజిఎం (ఏర్పనల్) ఎస్. రమేశ్ , పీకే ఓసి 4 ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి, ఈ ఈ. ఈ. శ్రీనివాస్, శ్రీనివాస్, డిటిఎం (సర్వే) ఎల్. దయాకర్ , డివై, సీఎంఓ డా. జ్యోతిర్మాయి, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కె. స్వప్ప , పర్యావరణ అధికారి జె. శ్రీనివాస్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్ , డివై. పిఎం బి. శ్యామ్ ప్రసాద్, ఏక్సిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ : ఎస్సై వెంకటకృష్ణ

**ఖమ్మం, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** ద్విచక్ర వాహనాలకు సరియైన నంబర్ ప్లేట్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. తల్లాడ లో మంగళవారం సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడి తప్పించు కునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## జీవో 76 కింద అర్హులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్1 (జనం సాక్షి):** జీవో నెంబర్ 76 ద్వారా అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరానికి బీజేపీ జిల్లా నాయకులు పొనిశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 76 కింద అన్ని అర్హతలు కలిగి, దరఖాస్తులు చేసుకున్న వారికి సంవత్సరాల తరబడి జాప్యం చేయకుండా వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొత్తగూడెం పట్టణంలో అనేక మంది కుటుంబాలు ఏళ్లుగా తమ ఇళ్ల స్థలాలపై హక్కులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో. ప్రకారం అర్హత ఉన్నప్పటికీ పట్టాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా విచారణ పూర్తి చేసి, ఎలాంటి వివక్ష లేకుండా ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించి పట్టాలు అందించాలని ఆయన కోరారు.ప్రజల న్యాయమైన డిమాండ్ పరిష్కారం అయ్యే వరకు బీజేపీ అండగా ఉంటుందని పొనిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.





## అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలన

**మధిర, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** మధిర పట్టణంలోని 18వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయడంతో పాటు, నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ మహిళా కమిటీ నాయకురాలు బాహటం వనజ, కాంగ్రెస్ నాయకులు బాహటం శ్రీనివాసరాజు, ముల్లంగి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ కోచింగ్‌లో ఆరు వారాల శిక్షణ పూర్తి

### రియాజ్ పాషాకు సర్టిఫికెట్ అందజేసిన జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి



**కొత్తగూడెం 1 సెప్టెంబర్ జనంసాక్షి** కొత్తగూడెం రామవరం ప్రాంతానికి చెందిన అథ్లెటిక్స్ కోచ్ ఎస్.కె. రియాజ్ పాషా భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోని పాటియాలా నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా సంస్థలో నిర్వహించిన ఆరు వారాల క్రీడా శిక్షణ సర్టిఫికెట్ కోర్సు –అథ్లెటిక్స్ను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భం గా జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పరంధామ రెడ్డి రియాజ్ పాషాకు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. జాతీయ స్థాయిలో పొందిన శిక్షణను ఉపయోగించుకొని స్థానిక అథ్లెటిక్స్ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించాలని ఆయన ఆకాంక్షించారు. రియాజ్ పాషా కోర్సు పూర్తి చేయడం పట్ల అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధి మహీధర్, జాతీయ క్రీడాకారుడు ఎం.డి. బాబ్జి అభినందనలు తెలిపారు. అథ్లెటిక్స్‌లో నూతన శిక్షణా పద్ధతులను నేర్చుకొని వాటిని క్రీడాకారుల అభివృద్ధికి వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్‌లు డి. మల్లికార్జున్ రావు, సుస్మాబాయి పాల్గొన్నారు.

## ప్రభుత్వమే ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇవ్వాలి : డాక్టర్ కె వి కృష్ణారావు



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 1 ( జనం సాక్షి )** విముక్తి జాతుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంచార జాతుల నాయకులు పాల్గొని ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు.ఈ కార్యక్రమానికి సంచార జాతుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు వల్లెపు సోమరాజు అధ్యక్షత వహించారు. డా. కె.వి. కృష్ణారావు , డెరంగుల బ్రహ్మం ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వల్లెపు సోమరాజు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. సంచార జాతులకు చెందిన ప్రతి కులానికి ప్రభుత్వమే స్థలం కేటాయించి, ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.డా. కె.వి. కృష్ణారావు మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు. ఆత్మగౌరవ భవనాలు కేవలం సమావేశాల కోసం మాత్రమే కాకుండా ఆయా కులాల సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు.డెరంగుల బ్రహ్మం మాట్లాడుతూ సంచార జాతుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించి ఇవ్వడంతో పాటు, వాటి నిర్వహణకు కూడా ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆత్మగౌరవ భవనం అనేది కేవలం ఒక భవనం కాదు,ప్రతి సంచార జాతి కులం యొక్క చరిత్ర, సంస్కృతి, ఐక్యతకు ప్రతీక. అందుకే వాటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పొదిలి నరసింహారావు, పూసల షేక్ మస్తాన్, గారడీ సాయిబు పఠాన్ బడే ఖాన్, బత్తుల గోపాల్, ఒర్సు కృష్ణ, మల్లూరు కృష్ణయ్య, బాలేఘాట్ నరసింహారావు తదితర ముఖ్య అతిథులు పాల్గొన్నారు.అలాగే చల్లాయాలద్రి, వల్లెపు హరిష్, నాగేశ్వరరావు, రాము, ఉపేందర్, రాములు, పెనుగొండ వీరయ్య, వెంకన్న, వేముల వెంకటనారాయణ, సర్వేశ్, ఎడుకొండలు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితర సంచార జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ పండుగలో పిల్లుట్ల రఘుకు ఘన స్వాగతం



గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి): గరిడేపల్లి మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో ముత్యాలమ్మ పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు హాజరయ్యారు.రఘు రాక సందర్భంగా గ్రామంలో యువకులు భారీ బైక్ ర్యాలీ, డీజే, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. పండుగ వాతావరణంలో ఆయన గ్రామస్థులను పలకరిస్తూ వేడుకల్లో పాల్గొన్నారు.హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా రఘును తమ ఇంటి కొడుకులా, అన్నలా ఆదరిస్తూ ప్రజలు అభిమానం చూపుతున్నారని అభిమానులు తెలిపారు.

## శుద్ధ మట్టితో రోడ్డు నిర్మాణం.. నాణ్యతపై అనుమానాలు

### ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేష్ డిమాండ్

మఠ్రగూడ, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) శివన్నగూడ నుంచి నామాపురం వరకు చేపడుతున్న తారు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేష్ డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణంలో పెద్ద మొత్తంలో తెల్లటి శుద్ధ మట్టిని వినియోగిస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు.రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న మట్టి నాణ్యతపై అనుమానాలు ఉన్నాయని నగేష్ పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని వినియోగిస్తే రోడ్డు పటిష్టత దెబ్బతిని, వర్షాకాలంలో రోడ్డు త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గుత్తేదారును ప్రశ్నించగా, "ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది.. మేము ఇదే రోడ్డు, ఇదే మట్టి పోస్తాం.. ఏం చేస్తారో చేసుకోండి" అని సమాధానం ఇచ్చినట్లు నగేష్ ఆరోపించారు. అయితే, రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఇష్టానుసారం కాకుండా ప్రభుత్వ నిబంధనలు, సాంకేతిక ప్రమాణాలు, అంచనాలకు అనుగుణంగా జరగాలని ఆయన స్పష్టం చేశారు.అలాగే రోడ్డు నిర్మాణానికి వినియోగిస్తున్న మట్టిని ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? దానికి రెవెన్యూ శాఖ, మైన్స్ శాఖ అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను మఠ్రగూడ తహసీల్దార్, సంబంధిత మైన్స్ అధికారులు పరిశీలించాలని కోరారు. "ప్రజాధనం ఖర్చు చేసి నిర్మిస్తున్న రోడ్డు పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదు. అధికారులు వెంటనే స్పందించి పనులను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలి" అని నగేష్ డిమాండ్ చేశారు.



# సీపీఎస్ రద్దు ఎప్పుడు..?

### నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

### ఓపీఎస్ పునరుద్ధరించాలని ప్రభుత్వానికి డిమాండ్




తిరుమలగిరి (సాగర్) సెప్టెంబరు 01 (జనంసాక్షి): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రతకు ఓపీఎస్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆందోళనలను ప్రభుత్వం ఇంకా ఎన్నాళ్లు పట్టించుకోదు? సీపీఎస్ రద్దుపై స్పష్టమైన నిర్ణయం ఎప్పుడు తీసుకుంటుంది? అని ఉద్యోగులు ప్రశ్నించారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనరసింహ, ఆర్ఐ లక్ష్మీకాంత్, సీనియర్ అసిస్టెంట్ సలీం, జూనియర్ అసిస్టెంట్ కృష్ణవేణి, రాజేష్, రికార్డు అసిస్టెంట్ పావని, జీపీఓలు రామస్వామి, సైదులు, నాగయ్య, అటెండర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతల అక్రమ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం



రామన్నపేట, సెప్టెంబర్ 1 (జనంసాక్షి): నల్గొండలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటి పై కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడికి నిరసనగా నల్గొండలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేయడానికి వెళ్లిన రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య ను అక్రమంగా అరెస్టు చేసి నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని నిరసిస్తూ మంగళవారం రామన్నపేట సుభాష్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీది సిగ్గుచేటు చర్య అని ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి నీ ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ఇలాంటి పిరికిపంద చర్యకి పూనుకున్న కాంగ్రెస్ పార్టీని రానున్న రోజులలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం కాదు దమ్ముంటే ప్రజల సమస్యలని తీర్చాలని, విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 15వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి వెంటనే చెల్లించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేర్చే వరకు బిజెపి పార్టీ ప్రజాక్షేత్రంలో ఉంటూ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు చేస్తూ బిజెపి నాయకులని, కార్యకర్తలని భయపెట్టాలని చూస్తే ఇంతకు మించిన ఉత్తేజంతో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే రోజు త్వరలోనే వస్తుందని, అరెస్ట్ చేసిన బిజెపి కార్యకర్తలను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య బిజెపి ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ కార్యదర్శి బాత్క నరేష్ బిజెపి సీనియర్ నాయకులు జల్ల లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, దోగుపర్తి సుభాష్, అప్పం లక్ష్మీనరసయ్య, మచ్చ మహేష్, పిండం శీను, ఏనుగుల సురేష్, బాత్క సైదులు, వావిళ్ళ సంతోష్, అప్పం తిరుమలయ్య, సింగనపోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపికలు

గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి): గరిడేపల్లి మండలంలోని వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపికలు2026 ఘనంగా ప్రారంభమయ్యాయి. గరిడేపల్లి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్-14, అండర్-17 బాలురు, బాలికలు కబడ్డీ, ఖో-ఖో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు కలిసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎంఈవో శత్రు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేశారు.క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. పోటు కోటేశ్వరరావు-తులశమ్మ జ్ఞాపకార్థం పోటు విక్రమ్ స్కూల్ పిల్లల స్పోర్ట్స్, బాలికల విజేతలకు మెమెంటోలను కాంగ్రెస్ గ్రామ శాఖ, బాలుర విజేతల మెమెంటోలకు కామళ్ల గురునాథం జ్ఞాపకార్థం ఆయన సోదరులు కామళ్ల శ్రీకాంత్, కామళ్ల కిరణ్ దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ కనకయ్య, ప్రైమరీ హెడ్మాస్టర్ చంద్రయ్య, పీఈటీ లు బాబు, రామారావు, రాజ్యం, చెన్నగాని రామయ్య, వార్డు మెంబర్లు ములకలపల్లి నాగరాజు, కామళ్ల కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్ రైతు ర్యాలీకి నో పర్మిషన్

మిర్యాలగూడసెప్టెంబర్ 1 (జనంసాక్షి): బీఆర్ఎస్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి నిరాకరణ జనం సాక్షి, మిర్యాలగూడ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్న రైతు ర్యాలీ, బహిరంగ సభకు మిర్యాలగూడ పోలీసులు అనుమతి నిరాకరించారు. సెప్టెంబరు 3న మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ, అనంతరం రాజీవ్‌చౌక్‌లో సభ నిర్వహించే దుకు బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అనుమతి కోరారు.రైతుల సమస్యలు, సాగునీరు, విద్యుత్, యూరియా కొరత, రైతుభరోసా తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఇచ్చిన దరఖాస్తులో పేర్కొన్నారు.అయితే రాజీవ్‌చౌక్ ప్రధాన కూడలి కావడం, కోదాద?జద్చర్ల జాతీయ రహదారి అక్కడి నుంచి వెళ్లడం, భారీగా ప్రజలు తరలివస్తే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉండటంతో పోలీసులు అనుమతి నిరాకరించారు. వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలం లేకపోవడం, ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలు అందుబాటులో లేకపోవడం, పరిసరాల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటాన్ని కూడా పోలీసులు కారణాలుగా పేర్కొన్నారు.ప్రజలకు ఇలాంటి ఇబ్బంది లేకుండా అసౌకర్యం కలగకుండా గా వేరే ఖాళీ ప్రదేశం లో గాని ఫంక్షన్ హాల్ లో గాని నిర్వహించుకోవడాని ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.

# సెప్టెంబర్ 9న వరంగల్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సు



**గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండలాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్ లో గరిడేపల్లి, హుజూర్ నగర్, నేరేడుచర్ల, పాలకవీడు నాలుగు మండలాల సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరిగిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఎందరో మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించామని, సాధించిన ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలంటే విద్య, రాజకీయ, ఆర్థికంగా జాతిని మేల్కొలిపి ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే వరంగల్ లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని, సదస్సుకు ఎస్సీ వర్గీకరణ ప్రదాత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, ఎడవెల్లి చంద్రయ్య మాదిగ, గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ, నేరేడుచర్ల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ మాదిగ, హుజూర్ నగర్ అధ్యక్షులు మెరిగ మట్టపల్లి మాదిగ, ఎంఎస్పీ నేరేడుచర్ల అధ్యక్షులు మచ్చ శ్రీను మాదిగ, గుండెపంగు బాబు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఎడవల్లి బాటసారి, పోలే శ్యామ్, చిల్ల అశోక్, విజయ్ కుమార్, దూరే వినోద్, అలంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నయని ఈ ఫీజులు చెల్లించలేని దుస్థితి కారణంగా ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు కళాశాలలో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోతున్నాయి కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మొత్తంగా ఈ ప్రభావం ఒక కోటి కుటుంబాలపై పడింది ఇంతటి దుర్భర పరిస్థితిని బీసీ ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఈ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఎటువంటి ఆటంకం లేకుండా తమ విద్యను సాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అర్జెంటుగా ప్రభుత్వ కళాశాలలో చెల్లించే ఫీజులతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీ యాజమాన్యం ఆపకుండా వెంటనే సర్టిఫికెట్లు ఇచ్చేలా ఒక జీఓని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్రబాబు, బీసీ సంఘం జిల్లా నాయకులు,చిలక రాజు శ్రీను,పిల్లలమర్రి పుల్లారావు,మండల నాయకులు ఎడవెల్లి అరుణ్ కుమార్,సుంకరి అవినాష్,ఇంజమూరి వెంకటేశ్వర్లు,బొగ్గారపు దుర్గయ్య ,ఆకారపు బాజీ,చిలక రాజు సుధాకర్,లక్ష్మీనర్సులు, తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా

## పాటిస్తూ నిరసన

**బొమ్మలరామారం సెప్టెంబరు1 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలో సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహసిల్దార్ సునీల్ రావు మాట్లాడుతూ 2004 నుండి ప్రభుత్వ ఉద్యోగుల పాలిట పెనుభూతంగా ఉన్నటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ మైలారం సత్తయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సి ఉంటుంది డి ఏ లను వెంటనే కట్టించాలని హెల్త్ కార్డ్ ని పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి రవీంద్ర గోపాల్ దాస్ రాజ్ కుమార్ జి వెంకన్న ఎల్వి రమణ నవీన్ విజయ శాంతి వెన్నెల టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై తప్పుడు ప్రచారాన్ని అరికట్టాలి

### అమర ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి :రాపోలు నవీన్ కుమార్



**నేరేడుచర్ల సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తిత్వం, జీవితం, ఆలోచనా విధానం మరియు రాజ్యాంగ నిర్మాణంపై గత కొన్ని రోజులుగా కావాలనే దురుద్దేశపూర్వకంగా సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, అసత్య కథనాలు ప్రచారం చేస్తున్న అమర ప్రసాద్ అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నేరేడుచర్ల ప్రధాన కూడలి నందు దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాపోలు నవీన్ కుమార్ బిసి జేఏసీ రాష్ట్ర నాయకులు దూళిపాళ ధనుంజ నాయుడు మాట్లాడుతూ అమర ప్రసాద్ అనే వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి తప్పుడు మరియు నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడంతో పాటు, "కల్పిత నాయకుడు" అనే పుస్తకాన్ని ప్రచురించి త్వరలో విడుదల చేస్తానంటూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని, ప్రపంచంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అసత్య ప్రచారం చేయడం సమాజంలో అపోహలు, విద్వేషాలు మరియు అశాంతికి దారితీసే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కాబట్టి ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించి, చట్టపరంగా నేరం నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కలిమ్ ,మర్రి నాగేశ్వరావు, పల్లెపంగ నాగరాజు, పెరుమాళ్ళ సతీష్ కుమార్, యడవెల్లి శ్రీకాంత్, రామ్ సైదులు, అవిరెండ్ల నాగేంద్ర బాబు, అరె శ్రీకాంత్, చిలకరాజు శ్రీను, రెడపంగ దానియేలు ,తకెళ్ల నాగార్జున, కొప్పు గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకురాని కెసిఆర్ పై ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలపాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తకుండా అసలు అసెంబ్లీకి రాని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై ఆ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేయాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న హితవు పలికారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ఎమ్మెల్యే అయిన అనంతరం అసెంబ్లీకి రాకుండా ప్రతినెల వేతనం తీసుకుంటూ ఇప్పటివరకు ప్రభుత్వ ఖజానాకు 22 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు, ప్రతిపక్ష నాయకుడికి అసెంబ్లీకి వచ్చే బాధ్యత లేదా అని అన్నారు, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు, కాంగ్రెస్ పార్టీ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనతో పాలన సాగిస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి నేటికి 1000 రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రతిపక్ష బీ ఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆరోపణలు ధర్నా చేస్తామనీ చెప్పడంసిగ్గుచేటు అది అన్నారు, అసెంబ్లీ ముందున్న ఇనుప కంచెలను తొలగించి సామాన్యుల కూడా అసెంబ్లీ ప్రవేశాన్ని కల్పించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ. రైతు భరోసాని పెంచింది అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారి అందరికీ పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం , ఇందిరమ్మ ఇల్లు, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు మరియు మహిళలకు బస్సులు పెట్రోల్ బంకులు, సన్న బియ్యం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు, 200 యూనిట్లు ఉచిత కరెంటు కొత్త రేషన్ కార్డులు, హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని సంపాదించి పెడితే జీర్ణించుకోలేని ప్రత్యక్ష పార్టీలు రాద్ధాంతం చేయడాని ఆయన విమర్శించారు, ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధిని కళ్లతో చూడాలని అన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

### కాంగ్రెస్ ప్రభుత్వం 1000 పాలన.. ఘనంగా విజయోత్సవాలు..



**జనం సాక్షి,మిర్యాలగూడ:** ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వం ధ్యేయం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 1000 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమష్టిగా కృషి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ, వార్డ్ ఇంచార్జ్, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ధర్నాతోనే వరదకాలువకు నీరు

**పెద్దవూర సెప్టెంబర్ 1 (జనం సాక్షి )** వరద కాలువ నీటిని డి-8, డి-9, డిస్ట్రిబ్యూటర్ కాల్వల ద్వారా విడుదల చేసి పెద్దవూర మండలంలోని 30 చెరువులు, కుంటలను నింపాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సాగర్?హైదరాబాద్ హైవేపై వరద కాలువ సమీపంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ ధర్నా నేపథ్యంలో సెప్టెంబర్ 3న విడుదల చేస్తామన్న నీటిని సెప్టెంబర్ 1నే విడుదల చేశారని అన్నారు. నీటిని మధ్యలో నిలిపివేస్తే మళ్లీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. రైతు సమస్యలపై సెప్టెంబర్ 3న కేటీఆర్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో జరిగే సభకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు



## పత్తిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన

### పొలం పరిశీలించిన తర్వాతే పురుగుమందుల పిచికారీ చేయాలి

### ఎకరాకు ఐదు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి



చింతలపాలెం, సెప్టెంబర్ 1 (జనం సాక్షి): చింతలపాలెం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఆత్మ (హుజూర్‌నగర్) ఆధ్వర్యంలో పత్తిలో సమగ్ర సస్యరక్షణపై రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు కిరణ్‌కుమార్, నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంట ఉత్పత్తి శాస్త్రవేత్త కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పత్తిలో ప్రస్తుతం ఆశించే గులాబీ రంగు పురుగు, తెల్లదోమ, పచ్చదోమ నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్త నరేష్ మాట్లాడుతూ మిరప పంటలో సమగ్ర పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు పురుగుమందులను విచక్షణారహితంగా వినియోగించకుండా, ముందుగా పొలాన్ని పరిశీలించిన అనంతరం అవసరాన్ని బట్టి మాత్రమే పిచికారీ చేయాలని సూచించారు. ఎకరాకు ఐదు చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, బుట్టల్లో ఎనిమిది రెక్కల పురుగులు కనిపించినప్పుడు మాత్రమే పురుగుమందులు పిచికారీ చేయాలని తెలిపారు. పత్తి పంటలో వేపనూనె, పసుపు రంగు జిగురు అట్టలు, వేపపిండి వినియోగం ద్వారా పురుగులను నియంత్రించవచ్చని క్షేత్రస్థాయిలో ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో 25 మంది రైతులకు శిక్షణ అందిస్తున్నట్లు ఆత్మ సహాయ విస్తరణ అధికారి రమ్య తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశాంక్, విస్తరణ అధికారులు భవన్, దుర్గాభవాని, ఆత్మ సహాయ విస్తరణ అధికారి రమ్య, ప్రాజెక్టు విద్యార్థులు, 25 మంది రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై కుమార స్వామి

### కాటేపల్లిలో అవగాహన సదస్సు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎస్ఐ

మోటకొండూరు, సెప్టెంబరు 1(జన సాక్షి):- రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోటకొండూరు ఎస్సై కుమారస్వామి సూచించారు. మంగళవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు 'సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు'ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ.. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని హెచ్చరించారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఆధార్, పాన్ కార్డు వివరాలను ఎవరికీ చెప్పకూడదన్నారు. లాటరీలు తగిలాయని, తక్కువ ధరకు వస్తువులు ఇస్తామని వచ్చే ఆన్‌లైన్ ప్రకటనలు నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు కోల్పోతే, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే, పోయిన డబ్బును తిరిగి రికవరీ చేసే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని వివరించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి ఈ సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు , యువత ,పాల్గొన్నారు.




## 100 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ

### హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం: హాలియా ఎస్ఐ సాయిప్రశాంత్



హాలియా సెప్టెంబర్ 1 జనంసాక్షి : ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ కేవలం ఫ్యాషన్ కోసం కాదని, అది ప్రాణ రక్షణ కవచమని హాలియా ఎస్ఐ సాయిప్రశాంత్ అన్నారు. మంగళవారం హాలియాలోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో కార్పెంటర్ యూనియన్ సంఘం అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తన సోదరుడు కాతోజు పరిపూర్ణాచారి జ్ఞాపకార్థం ఎల్లయ్యచారి ద్విచక్ర వాహనదారులకు 100 ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సాయిప్రశాంత్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది తలకు తీవ్ర గాయాలు కావడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. సమాజ హితం కోసం పరిపూర్ణాచారి జ్ఞాపకార్థం ఇటువంటి ఉపయోగకరమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టిన కాతోజు ఎల్లయ్యచారిని, నిర్వాహకులను ఎస్ఐ అభినందించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, మాజీ మండల అధ్యక్షుడు, ప్రస్తుత కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్ సలహాదారులు మజహార్ మొయినుద్దీన్, నకరికంటి సైదులు, దేవస్థాన అధ్యక్షుడు చెన్నోజు మోహనాచారి, ప్రతినిధులు కొమ్మనబోయిన చంద్రశేఖర్, మెలోజు శ్రీనివాసచారి, సొనగంటి సాగర్‌చారి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల ఎగవేతపై నిరసనను విజయవంతం చేద్దాం

### మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 01(జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల ఎగవేతపై చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమరగౌడ్ లు అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాలు, హుజూర్‌నగర్ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి సూచనల మేరకు సెప్టెంబర్ 2 నుండి 8 వరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నేడు ఉదయం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో అడ్డరోడ్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 1000 రోజులవుతున్నా అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు దక్కింది గుండు సున్నా అని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేసి ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ నిరసన అని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, దొడ్డ నరసింహారావు, కౌన్సిలర్లు వల్లెపు నాగరాజు, సుజాత చంటి, రాగి శ్రీనివాస్ చారి, శీలం నాగరాజు, కస్తాల రామకృష్ణ, మాడుగుల దశరథ, జడ అంజి, మల్లెపల్లి నరసింహారావు, సోమపంగు రవీందర్, అలవాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలోని అంజలి, పినాకిల్,శ్రీ చైతన్య,శ్రీ వాణి పాఠశాలల్లో కరపత్ర ప్రచారం

### సెప్టెంబర్ 05న ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల అధ్యాపకులకు సన్మానం



నేరేడుచర్ల,సెప్టెంబర్ 01(జనంసాక్షి): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఘన గౌరవ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీపీటీఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జె. నరసింహారావు తెలిపారు. నేరేడుచర్లలోని అంజలి, పినాకిల్,శ్రీ చైతన్య,శ్రీ వాణి పాఠశాలల్లో కరపత్ర ప్రచార సందర్భంగా అయన మాట్లాడుతూ, విద్యా రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులను "రాధాకృష్ణన్ అవార్డు"తో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలిసి కార్యక్రమ వివరాలను తెలియజేసి, సెప్టెంబర్ 5న జరిగే గౌరవ సన్మాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, సమాజ నిర్మాణానికి ఉత్తమ పౌరులను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజలి స్కూల్ ప్రిన్సిపాల్, సైదిరెడ్డి, సాగర్, అన్వర్, వెంకట్రెడ్డి, జానకిరామయ్య, టీపీటీల్ఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి యాదవ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ ప్రముఖ పురోహితుడు శంకర శాస్త్రి మృతి



జాజిరెడ్డిగూడెం మండల జనం సాక్షి: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్, ప్రముఖ పురోహితుడు మోత్కూరి శంకర శాస్త్రి (73) మంగళవారం మృతి చెందారు. మృతుడికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కాగా శంకర శాస్త్రికి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు నివాళులర్పించారు.

## అడివేములలో వీబీజీ రామ్ జీ గ్రామసభ



జాజిరెడ్డిగూడెం మండల **జనం సాక్షి:** 2026 27 ఆర్థిక సంవత్సరానికి గాను విబీజీ రామ్ జీ పథకంలో పనులు చేపట్టుటకు అడివెముల గ్రామంలో మంగళవారం గ్రామ సభను నిర్వహించారు. చేపట్టే పనులపై చర్చించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ కలకోట్ల శైలేందర్, ఉప సర్పంచ్ వజ్జే రవి, వీ బీ జీ రామ్ జీ టీ ఏ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి అనిత, వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఒంటెద్దు నరసింహారెడ్డి

గరిడేపల్లి, సెప్టెంబర్ 01 (జనంసాక్షి): అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండెం వీరస్వామి, ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోదాటి సైదులు, అనారోగ్యంతో మృతి చెందిన ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ కుటుంబాలను బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కమిటీ, వెలిదండ గ్రామ శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే: కొండ హరీష్ గౌడ్



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని, నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల నివాసంపై జరిగిన దాడిని హుజూర్‌నగర్ పట్టణ బీజేపీ శాఖ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఈ సందర్భంగా హుజూర్‌నగర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ, రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే కొంతమంది దాడులు, బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సింది విధానాలతో కానీ, దాడులతో కాదని ఆయన అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం అంటే కేవలం ఒక పార్టీ కార్యాలయంపై దాడి చేయడం కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజకీయ స్వేచ్ఛపై, రాజ్యాంగ విలువలపై దాడి అని కొండ హరీష్ గౌడ్ పేర్కొన్నారు. అదేవిధంగా నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడి చేయడం మరింత తీవ్రమైన విషయమని, రాజకీయ నాయకుల కుటుంబాల భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థులను భౌతికంగా అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని, ఇలాంటి ఘటనలను ప్రభుత్వం ఉపేక్షిస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరగకుండా ప్రభుత్వం తక్షణమే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, చుక్క హరీష్, సతి బలవంత్ సింగ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల స్థాయి క్రీడల నిర్వహణకై సన్నాహక సమావేశం

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):** మండల స్థాయి పాఠశాల క్రీడలను ఈనెల 9, 10 తేదీలలో జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్ నందు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. మండల స్థాయి క్రీడల నిర్వహణకై మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో పీడీలు, పీఈటీల సమావేశాన్ని నిర్వహించారు. 9న జూనియర్ విభాగం, 10న సీనియర్ విభాగం క్రీడలు ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో మండల క్రీడల కన్వీనర్ సైదులు, పిడీ మల్లేష్, పీ ఈ టీ లు పి.లలిత, సైదులు, వీరన్న, కిషోర్ లు పాల్గొన్నారు.

## ఒకే సర్వే నంబర్.. పరిహారంలో తేడాలెందుకు?

**రైతులకు సమన్యాయం చేయాలి..**

**లేకుంటే ఆందోళనలు : నోముల భగత్**



**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబరు 01 (జనంసాక్షి):** :నెల్లికల్ లిఫ్ట్ పైప్‌లైన్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులో అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. ఒకే సర్వే నంబర్లలో భూములు కోల్పోయిన రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో విధంగా పరిహారం చెల్లించడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు.చింతలపాలెం, తిమ్మాయిపాలెం గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతులకు ఒక గుంటకు రూ.58,932 చొప్పున నష్టపరిహారం ప్రకటించగా, అదే సర్వే నంబర్లలో భూములు కోల్పోయిన కొందరు రైతులకు రూ.58,932, మరికొందరికి రూ.17 వేలు, ఇంకొందరికి రూ.19 వేల చొప్పున చెల్లించడం అన్యాయమని అన్నారు. పరిహారం చెల్లింపులో ఇంత వ్యత్యాసం ఎందుకు వచ్చిందో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.మంగళవారం తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయానికి నోముల భగత్ కుమార్ చేరుకుని, రైతులకు చెక్కులు పంపిణీ చేసేందుకు వచ్చిన మిర్యాలగూడ మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి కలిసి రైతుల సమస్యను వివరించారు. అర్హులైన రైతులందరికీ ఒకే విధమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల మధ్య తేడాలు చూపిస్తూ పరిహారం చెల్లించడం సరికాదని, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రతి రైతుకు న్యాయం చేయాలని భగత్ స్పష్టం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే రైతులను సమీకరించి ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ సమాన నష్టపరిహారం అందించే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. నష్టపరిహారం చెల్లింపులో జరిగిన వ్యత్యాసాలను వెంటనే సరిచేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ



**అడ్డగూడూర్/సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** యాదగిరిగుట్ట లో ఈ నెల 8,9,10 వ తేదీలలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అడ్డగూడూరు మండల కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బెల్లి శ్రీకాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్,పోచంపల్లి,బీబీనగర్ భువనగిరి ప్రాంతాలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన యువజన ప్రతినిధులు హాజరవుతారని ఈ వచనాలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసుకోవడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బెల్లి శ్రీకాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ రైతు సంఘం మండల కార్యదర్శి బోనుగ సుదర్శన్ రెడ్డి ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు భాషబోయిన మల్లేష్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మందుల నవీన్, ఉదయ్, సురేష్, సంజయ్ యువజన నాయకులు బాలెంల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**అక్షర ఫౌండేషన్ కు ఉచిత అంబులెన్స్, 2 ఫ్రీజర్ బాక్సుల అందజేత**

**గండూరి జోనా 6వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు**

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ ల కుమారుడు గండూరి ప్రీతమ్ జోనా 6వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా అత్యవసర పరిస్థితుల్లో పేదల వైద్య సేవలకు అందుబాటులో ఉండే విధంగా సుమారు రూ. 26 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఒక అంబులెన్స్ వాహనాన్ని, రూ.1.80 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన రెండు ఫ్రీజర్ బాక్స్ లను అక్షర ఫౌండేషన్ వారికి అందజేశారు.అలాగే పేదలకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున సన్న బియ్యం ప్యాకెట్లను అందజేశారు.అంతకుముందు గండూరి జోనా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం

## - మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్




**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశంలో ప్రత్యేకంగా హుజూర్‌నగర్ పరిధిలో ఉన్న అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో, కౌన్సిల్ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలో ఉన్న అన్ని సమస్యలను చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 18 అంశాలతో కూడిన కౌన్సిల్ సాధారణ సమావేశపు ఎజెండాను కౌన్సిల్ సభ్యుల ముందు ప్రవేశపెట్టగా, హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో అన్ని వార్డుల కౌన్సిలర్లు, పురపాలక సంఘ కమిషనర్ కె..సతీష్ కుమార్, తహసీల్దార్ బండా కవిత, పట్టణ సీఐ చరమంద రాజు, మెడికల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ సైదా నాయక్, ప్రొబేషనరీ ఇన్‌స్పెక్టర్ వెన్నెల, సిడిపిఓ ఎ.పార్వతి, అగ్రికల్చర్ ఎంఏఓ స్వర్ణ, ఎలక్ట్రికల్ ఏఈ రాంప్రసాద్, ఇరిగేషన్ ఎఈ వినయ్, మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, ఏఈ వినోద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, జెఎఓ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్ల వార్డెన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**పెద్దవూర సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** నాగార్జునసాగర్ ప్రాజెక్టు తెలంగాణ ఎడమ కాల్వకు వచ్చే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుంటామని మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని వరద కాలువ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. డీ8 ద్వారా కుంకుడు చెట్టు తండాకు నీటిని అందిస్తామని, ప్రకృతి సహకరిస్తే వరద కాలువకు నిరంతరంగా నీరు విడుదల చేస్తామన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం చెరువులు, కుంటలకు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. అధికారం కోసం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని కోరారు.